క్లుప్తంగా

విత్తనశుద్ధితో మెరుగైన లాభాలు

వెలుగోడు: పంట సాగుకు ముందు రైతులు విత్తన శుద్ధి చేసుకుంటే మంచి దిగుబడితో పాటు అధిక లాభం పొందవచ్చు ఏఓ పవన్ కుమార్ అన్నారు. బుధవారం పలు గ్రామాల్లో రబీలో శనగ, మినుము పంటలు సాగు చేస్తున్న రైతులకు విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. సాగుకు ప్రధానంగా మేలు రకం విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి పాటిస్తే పంటను తెగుళ్ల బారిన పడకుండా రక్షించుకోవచ్చని తెలిపారు. మ్యాంకో జబ్బు నివారణకు థైరాం ఒక కేజీ విత్తనానికి 15 గ్రాముల మందు కలుపుకోవాలన్నారు. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తెగుళ్ల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చని చెప్పారు. తెల్లవారుజామున చలి తీవ్రత పెరుగుతుండటంతో వరి పంటకు జడలు కట్టుకుంటే మేలన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న పీఎంసీ వైస్ చైర్మన్ వహీద్

ఆత్మకూరు: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీఎంసీ వైస్ చైర్మన్ వహీద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఉన్నత పాఠశాల మైదానంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. అనంతరం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి



కోళ్లబావాపురంలో సీసీ రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి

నందికొట్కూరు రూరల్ : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోళ్లబావాపురం గ్రామంలో గడప గడప, ఎంపీపీకి సంబంధించిన రూ.14 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అభివృద్ధే ధ్యేయంగా పాలనను కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగార్జున, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్సలకు 13 మంది గుర్తింపు

కొత్తపల్లి: దృష్టి లోపం ఉన్న వారికి కంటిలో శుక్లాల శస్త్ర చికిత్సలు చేయించేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి 13 మందిని గుర్తించినట్లు కంటి వైద్య నిపుణులు షేక్షావలి తెలిపారు. బుధవారం కొత్తపల్లి, ఎర్రమఠం వైద్యాధికారులు దీపా నాగవేణి, జబీర్ ఆధ్వర్యంలో చికిత్సల కోసం వారిని నంద్యాలకు తరలించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు చేయించుకుని దృష్టి లోపం ఉన్నవారికి శాస్త్ర చికిత్సలు చేయించేందుకు ఎదురుపాడు 5, కొక్కెరంచ 3, శివపురం 3, వీరాపురం 1, కొత్త మాడుగుల నుంచి ఒకరికి శుక్ల ఆపరేషన్ల కోసం నంద్యాల శాంతిరాం వైద్యశాలకు తీసుకువెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ బీమా పేదలకు వరం

నందికొట్కూరు: వైఎస్సార్ బీమా పేదలకు ఓ వరమని 2వ వార్డు కౌన్సిలరు జాకీర్ హుసేన్ అన్నారు. బుధవారం పట్టణంలోని 2వ వార్డులో నివాసముంటున్న షేక్ అహ్మద్ రసూల్ అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా మంజూరైన రూ.10 వేల నగదును అందజేశారు.

‘ఆడుదాం ఆంధ్ర’ రిజిస్ట్రేషన్ ప్రారంభం

నందికొట్కూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులు సమీపంలోని సచివాలయంలో వలంటీర్ల ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. డిసెంబరు 13వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఈ టోర్నమెంట్ ఆడేందుకు అర్హులు కాదని చెప్పారు.



జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్



కరివేనలో బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వడ్డెమానులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



తిమ్మాపురంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పర్వత యుగంధర్ రెడ్డి



గోపవరంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, నాయకులు

వెల్లువలా సంక్షేమ పథకాలు

- ఇచ్చిన మాట తూచా తప్పకుండా నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- వేంపెంటలో ‘పల్లెకు పోదాం’

పాములపాడు:దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు వెల్లువలా అమలవుతున్నాయని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం మండలంలోని వేంపెంట గ్రామంలో సర్పంచు మాణిక్యమ్మ అధ్యక్షతన నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిన మొత్తం రూ.29,38,20,834 సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగనహమోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రజల కష్టనష్టాలను ప్రత్యక్షంగా గమనించారన్నారు. అందుకనుగుణంగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రతి ఒక్కరికి మేలు కలిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోపీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ పఠాన్ బాబు, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, సర్పంచులు రామస్వామి, కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ బషీరాహ్మద్, నాయకులు షేక్షాఅలీ, మాలిక్, రాములమ్మ, ముడియాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, ఎంపీటీసీలు దేవమ్మ, నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కట్టా చంద్రశేఖరరెడ్డి, ఎస్ వెంకటరెడ్డి, రవీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలో 8, 20, 28వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రహత్, మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు రాధిక, అబ్దుల్ రవూఫ్, లాలు, హమీద్, జేసీఎస్ కన్వీనర్



నందికొట్కూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

మిడుతూరు: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అన్నారు. బుధవారం మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ నాగస్వామిరెడ్డి అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి, బైరాపురం సర్పంచ్ ఫణిభూషణ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, ఎంపీటీసీ కోటేశ్వరుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్దకే నేరుగా సంక్షేమ పథకాలు

ఆత్మకూరు: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలనలో నేరుగా ప్రజా సంక్షేమ పథకాలను పేదల ఇళ్ల వద్దకు చేరుకుంటున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌మీర్, కో ఆప్షన్‌సభ్యులు రషీద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని లక్ష్మీనగర్ సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీనగర్ సచివాలయ పరిధిలో రూ 28,16,52,430లు నేరుగా ప్రజల వద్దకు చేరాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మొమిన్ మునీర్ బాషా, రెహమాన్, జాకీర్, పార్వతి, పాన్‌బాషా, కలిముల్లా తదితరులు పాల్గొన్నారు.

కరివేనలో ..

మండలంలోని కరివేన గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మోహన్‌కుమార్, ఎంపీపీ తిరుపాలమ్మ, సర్పంచ్ మాణిక్యమ్మ, జెడ్పీటీసీ కురుకుంద శంకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బాలస్వామి, జేఈఎస్ అధ్యక్షులు లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

మహానంది: సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పిలుపునిచ్చారు. గోపవరం గ్రామంలో బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అందిన రూ. 33.09కోట్ల సంక్షేమ లబ్ధి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గోపవరం సొసైటీ డైరెక్టర్ అశోక్‌రెడ్డి, నాయకులు ఏవీ కృష్ణారెడ్డి, పరమేశ్, విశ్వనాథరెడ్డి, శంకర్, వెంకటేశ్వరరెడ్డి, కుంచపు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కడమలకాల్వలో..

బండిఆత్మకూరు :మండలం కడమలకాల్వ గ్రామంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, సర్పంచ్ మేరీ పుష్పాంజలి ఆధ్వర్యంలో బుధవారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అందిన రూ. 26.35కోట్ల లబ్ధికి సంబంధించి సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, నాయకులు పల్లె సోమశేఖర్‌రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం సున్నిపెంట గ్రామ సచివాలయం -3 లో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎంఏ రజాక్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గుండయ్య యాదవ్, నాయకులు భరత్‌రెడ్డి, ప్రవీణ్ దివ్యతేజ, పాపారావు, ఏసు, గౌస్‌మొహిద్దీన్, నసీమ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు: మండల పరిధిలోని వేల్పనూరు గ్రామంలో ‘ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.21,63,75,019 వివరాల బోర్డు ఎంపీడీవో షేక్ అమానుల్లా ఆవిష్కరించారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



కడమలకాల్వలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నాయకులు



సున్నిపెంటలో బ్రోచర్లు విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు



మాట్లాడుతున్న చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: ప్రభుత్వం పట్టణాభివృద్ధికి ప్రత్యే క నిధులు కేటాయించిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో ఏర్పాటు చేసిన మున్సిపల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పట్టణంలో వెనుకబడి కాలనీలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు రూ.16 కోట్లు తెచ్చారని గుర్తు చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. పట్టణంలోని 70 శాతం వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఏన్నో ఏళ్ల నుంచి నిర్మాణానికి నోచుకోని షాదీఖానా నిర్మాణం పనులు వేగంగా జరుగుతునట్లు తెలిపారు. మున్సిపల్ నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు జగనన్న ప్రభుత్వం రూ.2.34 కోట్లు విడుదల చేసిందన్నారు. ఇందుకు త్వరలో టెండర్లకు పిలుస్తునట్లు వెల్లడించారు. సమావేశంలో కమిషనర్ కిషో ర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, డీఈ నాయబ్ రసూల్, టీపీఓ బాలమద్దయ్య, హౌసింగ్ ఏఈ అరుణ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రబీలో వరి సాగువద్దు

కొత్తపల్లి: మండలంలోని రైతులు రబీ సీజన్‌లో వరి పంటలను సాగు చేసుకోవద్దని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ సూచించారు. మండలంలోని శివపురం, కొత్తపల్లి రైతు భరోసా కేంద్రాలను ఏఓ మహేష్‌తో కలసి సందర్శించారు. రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రబీలో వరికి బదులుగా నీటి లభ్యత అనుగుణంగా అరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారు ల సూచనల మేరకు రైతులు పంటల సాగును చేపట్టాలని చెప్పారు. ఎక్కువ నీరు అవసరమయేయ పంటలను సాగు చేసుకోవడం వల్ల బెట్ట సోకే అవ కాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు మౌనిక, గ్రామ రె వెన్యూ అధికారి బాబుమియా, కొత్తపల్లి వ్యవసాయ సహాయకుడు చరణ్ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కనిపిస్తున్న ఏడీఏ ఆంజనేయ

పురాతన మర్రి చెట్టును తొలగించొద్దు

జూపాడుబంగ్లా: 350ఏళ్ల చరిత్ర ఉన్న పురాతన మర్రి చెట్టును నేషనల్‌హైవే రోడ్డు నిర్మాణం కోసం తొలగించేదుకు యత్నించగా తంగడంచ, మండ్లెం గ్రామాల ప్రజలు బుధవారం అడ్డుకొని అభ్యంతరం వ్యక్తం చేశారు. మండ్లెం-తంగడంచ గ్రామాల మధ్యన కర్నూలు-గుంటూరు రహదారి పక్కన సర్వేనెంబర్ 90, 11లలో అజంతా శ్రీనివాసులు పొలం వద్ద 350 ఏళ్ల చరిత్ర కలిగి 50మీటర్ల వ్యాసార్థం ఉన్న పురాతన ఊడలమర్రిచెట్టు ఉంది. ఈ చెట్టుకు ప్రజలు నిత్యం పూజలు చేయడంతో పాటు కోర్కెలు తీర్చేకల్పవృక్షంగా విరాజిల్లుతోంది. అంతేకాకుండా చెట్టుమొదట్లో ఉన్న అరుగు ప్రయాణికులకు సేదతీర్చటంతో పాటు శివరాత్రి, ఉగాది పర్వదినాల్లో కాలినడకన శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులకు చెట్టు నీడనే అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. హైవే నిర్మాణానికి కొలతలు చేపట్టిన సమయంలో వృక్షాన్ని నేలకూల్చమని పేర్కొన్న అధికారులు అలైన్‌మెంట్లో చెట్టు వివరాలు కనపర్చకుండా ఎలా నేలకూల్చుతారని ప్రశ్నించారు. అధికారులు చర్యలు తీసుకొని పురాతనమైన వృక్షాన్ని కాపాడాలని కోరుతున్నారు.



చెట్టు నరకకుండా కాపలాగా ఉన్న దృశ్యం

మహానందీశ్వరుడి సన్నిధిలో..



మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చిన స్వామిజీ

మహానంది: మహానందీశ్వరుడి సన్నిధిలో అనంతపురం జిల్లాకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు అల్వకొండ శివశంకర స్వామిజీ (అప్పాస్వామి) బుధవారం పూజలు నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ మేరకు ఆయన శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో స్వామిజీకి స్వామి,అమ్మవారి ప్రసాదాలు అందించారు.

బొల్లవరంలో ‘పొలం బడి’

మహానంది: రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు పొలంబడి నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సరళమ్మ తెలిపారు. బొల్లవరం గ్రామంలో బుధవారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతుల్లో విశ్లేషణాత్మకత పెంపొంది సమస్యలు వచ్చినప్పుడు స్వతహాగా నిర్ణయం తీసుకోగలరన్నారు. కార్యక్రమంలో ఏఓలు నాగేశ్వరరెడ్డి, ప్రభావతమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, ఏఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ సరళమ్మ

పట్టణాభివృద్ధే లక్ష్యం



సమావేశం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్

ఆత్మకూరు: పట్టణాభివృద్ధే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ పట్టణంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. వీధి దీపాలు, నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణాల కోసం తీర్మానాలు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆటస్థలంలో జిమ్ ఏర్పాటు విషయంపై సభ్యులు ప్రస్తావించారు. అయితే ఆ అంశం మినహా మిగతా వాటిని అంగీకరించారు. వీధి కుక్కలు అధికంగా ఉండడంతో వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రషీద్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యుత్ వైరు చోరీ

మిడుతూరు: స్థానిక విద్యుత్ ఉప కేంద్రం ఆవరణలో ఉన్న 600 మీటర్ల విద్యుత్ వైరు చోరీకి గురైనట్లు ఏఈ క్రాంతికుమార్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ జగన్ మోహన్ బుధవారం తెలిపారు. 24న ఉపకేంద్రం ఆవరణలోని రూ. 60వేలు విలువైన వైరును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శాప్ చైర్మన్ పదవీ కాలం పొడగింపుపై హర్షం

పగిడ్యాల: ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పదవీకాలాన్ని పొడగించడంపై జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, వైస్ ఎంపీపీలు బోరెల్లి శ్యామలమ్మ, పల్లె అరుణమ్మ, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, సహకార సొసైటీ చైర్మన్ శిరిగిరెడ్డి చంద్రారెడ్డి, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధార్థరెడ్డికి స్పోర్ట్స్ చైర్మన్ పదవి కాలాన్ని ఏడాది పాటు పొడగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

మార్పులు, చేర్పులపై జాగ్రత్తలు తీసుకోవాలి

మహానంది: ఓటరు జాబితాకు సంబంధించి సవరణలు, మార్పులు, చేర్పులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ ఆదేశించారు. మహానంది తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులు ఎవరైనా అర్హత ఉంటే ఓటరు నమోదులపై దరఖాస్తులు ఇస్తే స్వీకరించాలన్నారు. తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి, డీటీ సత్యశ్రీనివాసులు, ఎతఈఓ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటిపాడు వీబీకే ఎన్నిక

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు గ్రామంలో భారతి గ్రామైక్య సంఘం విలేజ్ బుక్‌కీపర్ ఎన్నిక బుధవారం జరిగింది. గ్రామంలోని గ్రామైక్య సంఘం కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంతి పథం ఏరియా కోఆర్డినేటర్ దేగలయ్య అధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఐదుగురు దరఖాస్తు చేసుకోగా అందులో ఒకరిని అనర్హులుగా ప్రకటించగా.. నలుగురిలో ఇద్దరు బుక్‌కీపర్ ఎన్నిక ప్రక్రియకు గైర్హాజరయ్యారు. బోయసరస్వతీ, కృష్ణవేణి మాత్రమే హాజరయ్యారు. సంఘం పరిధిలో 35పొదుపు సంఘాలుండగా 52 మంది పొదుపు మహిళలు పాల్గొన్నారు. చేతులు ఎత్తే పద్ధతి ద్వారా బుక్‌కీపర్ ప్రక్రియను నిర్వహించారు. బోయ సరస్వతీకి అత్యధికంగా 45 మంది చేతులు ఎత్తి మద్దతు తెలిపినట్లు ఏపీ తెలిపారు. ఈ మేరకు ఆమెను బుక్‌కీపర్‌గా నియమిస్తునట్లు తీర్మానం చేశారు. కార్యక్రమంలో సీసీలు గాంధీ, ధన్‌సింగ్‌నాయక్, నాగేశ్వరరావు, దేపాల్, అకౌంటెంటు రమేష్, గ్రామైఖ్య సంఘం లీడర్లు గోవిందమ్మ, పార్వతమ్మ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

చదువుకోవడం పిల్లల హక్కు

పగిడ్యాల: బడిఈడు కలిగిన పిల్లలందరూ బడిలోనే ఉండాలని, చదువుకోవడం వారి హక్కు అని ఎంఈఓ సుభాన్ అన్నారు. బుధవారం నెహ్రూనగర్ సచివాలయం-2లో ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఇటీవల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే(జీఈఆర్) సర్వేను పూర్తి చేసి బడిబయటి పిల్లలను గుర్తించి 15 ఏళ్ల వయస్సు వారందని బడిలో చేర్పించామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి పిల్లలు ఏఏ స్కూళ్లలో చదువుతున్నారో తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సందీప్‌నాయుడు బడికి వెళ్లడం లేదనే సమాచారం తెలుసుకుని.. వెంటనే స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతిలో చేర్పించారు. ఈ సర్వేలో ఎంఈఓ-2 మురళీమోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్, సచివాలయ కార్యదర్శి మల్లికార్జున తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు: మున్సిపాలిటీ పరిధిలోని బడి ఈడు పిల్లలను బడిలో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని అర్బన్‌కాలనీ సచివాలయంలో బుధవారం సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లుతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

మహానంది: బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ఎన్నికల డిప్యూటీ కలెక్టర్ వెంకటశివ, బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారులు యశోధ, మోహన్ అన్నారు. బండిఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు.



సందీప్ నాయుడును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించిన అధికారులు

నూతన మోటార్ ఏర్పాటు

మిడుతూరు: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉన్న బోరుకు సంబంధించిన మోటార్ మరమ్మతులకు గురికావడంతో మండల పరిషత్ నిధులతో నూతన మోటార్‌ను కొనుగోలు చేసి అమర్చినట్లు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి తెలిపారు. దీంతో నీటి సమస్య పరిష్కారమైందని చెప్పారు.

ఆర్థిక సాయం

జూపాడుబంగ్లా: మండలంలోని 80బన్నూరు గ్రామానికి చెందిన అర్షపోగు లాజరేషు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఆర్థికసహాయం అందజేశారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎల్లారెడ్డి సూచన మేరకు గ్రామానికి చెందిన నాయకులు తెలుగు సాంబ, అంజి, రాజేష్, సామేలు, శ్రీను, బాలు రూ.5వేల నగదును అందజేసి, ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు.